నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | పేజీలు 10

# వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మొద్దు

- సేవా భావంతో మెలిగే వారికి అవకాశం కల్పిస్తాం
- వాలంటీర్ వ్యవస్థకు మేము వ్యతిరేకం కాదు
- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల బెదిరింపులు ఇంకా ఆగడం లేదు
- జిల్లా ఎస్పీ దీనిపై చర్యలు తీసుకోవాలి.. మాజీ మంత్రి పరిటాల సునీత
- రాప్తాడు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** వాలంటీర్లకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకంగా ఉందన్నది అవాస్తవమని.. వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె రాప్తాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని అయ్యవారిపల్లి, ప్రసన్నాయపల్లి, చిన్మయ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పలు చోట్ల హారతులు పట్టి కాలనీల్లోకి అహ్వానించారు. బాబు సూపర్ సిక్స్ పథకాలపై ఆమె ప్రచారం

మిగతా 4లో

## నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అమిత్ బర్ధర్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా అమిత్ బర్ధర్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కేకేఎన్ అన్బు రాజన్ ను ఎలక్షన్ కమిషన్ బదిలీ చేసిన నేపథ్యంలో ఆయన స్థానంలో నూతన ఎస్పీగా అమిత్ బర్ధర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

04



## జగనన్న నోట.. మరోసారి వీరా మాట

- అండగా నిలబడదాం.. మెజార్టీతో గెలిపిద్దాం.
- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు



### నడవలేని వృద్ధులు, వికలాంగులకు

## ఇళ్ల వద్దనే పింఛన్ పంపిణీ

- డిఆర్‌డిఏ పీడి నరసింహారెడ్డి
- రూరల్ మండలంలో 80 శాతంకు పైగా పింఛన్ల పంపిణి పూర్తి : ఎంపీడీవో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నడవలేని స్థితిలో ఉన్న అర్హులైన వృద్ధులు, వికలాంగులకు ఇళ్ల వద్దకే వెళ్లి ఫించన్ సొమ్మును పంపిణి చేయాలని సచివాలయ ఉద్యోగులను డిఆర్‌డిఏ పీడి నరసింహారెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన అనంతపురము రూరల్ మండలం ఏ.నా రాయణపురం 5, కక్కలపల్లి 2 సచివాలయాలలో జరుగుతున్న ఫించన్ల పంపిణిని ఎంపీడీవో పుల్లయ్యతో కలసి పరిశీలించారు.

మిగతా 3లో

### ప్రభుత్వానికి రూ.లక్షల్లో పంగనామాలు

### వెంచర్ మాటున..

# భూ'మే(నే)త'లు!




- అనంత రూరల్ 14/1లో మిగులు భూమి హాంఫట్
- ముఖ్యనేత పేరుతో రూ. కోటి మేసిన కార్యదర్శి
- డిపిఓ, అహుడాకు వాటాలపై అనుమానాలు?
- ప్రభుత్వ నిబంధనలు గాలికి...
- పట్టపగలే ప్లాట్లు వేసి వ్యవసాయ భూమి విక్రయాలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ పరిధిలోని కొందరు అధికార పార్టీకి చెందిన నేతలు భూ"మేతలుగా తయారవుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాతేసి అంతా మా ఇష్టం ధనార్జనే ధ్యేయం అన్నట్లుగా ప్రభుత్వానికి పన్ను రూపేణా కట్టాల్సిన మొత్తాలను సైతం దిగమింగుతున్నారు. అడ్డుకోవాల్సిన పంచాయతీ కార్యదర్శికి, అహుడా అధికారులకు ఎంగిలి మెతుకులు మేస్తూ భూ వ్యాపారం ఎంచక్కా చేస్తున్నారు.

మిగతా 4లో

### జగన్ పాలనంతా అవినీతి, దోపిడీనే

### కేతిరెడ్డి కబ్జా రాజకీయాలకు

# లెక్కలు చెప్పడానికే వచ్చా..

- అవినీతిరహిత పాలన అందించడమే లక్ష్యం
- ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్
- సత్యకుమార్‌ను గెలిపించడమే తనముందున్న లక్ష్యం
- పరిటాలశ్రీరామ్



ధర్మవరం నియోజకవర్గంలో కేతిరెడ్డి అవినీతి, రాక్షస, దోపిడీ రాజకీయ పాలన సాగుతోందని, వాటికి లెక్కలు చెప్పి సెట్ చేయడానికే వచ్చానని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**ధర్మవరం మేజర్ న్యూస్:** సత్యకుమార్ యాదవ్ బీజేపీ తరపున అభ్యర్థిగా ఎంపికైన తరువాత స్థానిక టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్‌తో కలిసి గురువారం ధర్మవరంకు విచ్చేశారు. బత్తలపల్లి మండలం యర్రాయపల్లి వద్ద నుంచి భారీ వాహనాలలో తరలి వచ్చి స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి, సీఎం జగన్ దుమ్మెత్తి పోశారు. సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధర్మవరాన్ని ఎమ్మెల్యే కేటురెడ్డి కబ్జా, రౌడీరాజకీయాలుచేసి నాశనం చేశారన్నారు. వాటి లెక్కలు సెట్ చేయడానికే ధర్మవరం అభ్యర్థిగా రావడం ఒక దైవసంకల్పంగా బావిస్తున్నారన్నారు. తొలి రోజే తనకు ఇంతటి స్పందన రావడం జీవితంలో మరచి పోలేనిదన్నారు. ఇక్కడ బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పనిచేస్తాయని, అందరి సహకారంతో విజయం సాధిస్తానన్నారు. ధర్మవరాన్ని అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యమని ఇందుకోసం కేంద్రపెద్దలతో చర్చించి పరిశ్రమలు తీసుకురావడానికి కృషిచేస్తానన్నారు. కేటురెడ్డి

మిగతా 02

## చిన్న ప్రయోగాలు బహుళ ప్రయోజనాలు..



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ఎస్ఆర్ఐటి కళాశాల నందు ఫైనల్ ఇయర్ మెకానికల్ ఇంజనీర్ విద్యార్థులు ప్రాజెక్ట్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహించారు. గురువారం ప్రాజెక్ట్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. వాటిలో కొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, డీన్ చైతన్య కిషోర్, మెకానికల్ హెచ్ ఓ డి వంశీకృష్ణ, సివిల్ హెచ్వోడి వెంకట్ రెడ్డి, ఈ ఈ ఈ హెచ్ ఓ డి మేరీ మాత, లెక్చరర్ మోయిన్ అహ్మద్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ప్రాజెక్టు పేరు : హెడ్ టిల్ట్ కంట్రోల్ వీల్ చైర్ డిజేబుల్ పర్సన్స్... **విద్యార్థుల పేర్లు :** అజయ్ అనంతకృష్ణ, జస్వంత్, ఆంజనేయులు, నంద **ప్రయోగం ఇలా :** పుట్టుకతో లేదా ఏదైనా ప్రమాదం కారణంగా అంగ వైకల్యం ఏర్పడితే వారి జీవితం చక్రాల కుర్చీకే పరిమితమవుతుంటుంది. అటువంటి వారు ప్రతి చిన్న అవసరాలకు ఇతరులపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది అన్ని సమయాల్లో సాధ్యపడకపోవచ్చు. అందుకోసం దివ్యాంగులు ఉపయోగించే చక్రాల కుర్చీ స్థానంలో హెడ్ టిల్ట్ కంట్రోల్ వీల్ చైర్ దివ్యాంగులకు ఉపయోగపడుతుందని విద్యార్థులు తెలిపారు. ఈ యొక్క ప్రాజెక్టు గైడ్ మోయిన్ అహ్మద్ సహకారంతో పూర్తి చేయడం జరిగింది అని విద్యార్థులు తెలిపారు.

## అనారోగ్య బాధితులకు తెదేపా ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

### నిత్యావసరాలు, నగదు నూర్ భాషా సంఘం ప్రతినిధులకు అందచేత



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక లాలు స్వామి గుడి వద్ద నివాసముంటున్న దూదేకుల రఫీ బ్రెయిన్ స్ట్రోక్ సోకి అనారోగ్యానికి గురి అయ్యారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నూర్ భాషా సంఘం ద్వారా తెలుసుకున్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు బాధితులకు ఆర్థిక చేయూతను అందజేశారు. గురువారం సంబంధిత ఆర్థిక సాయాన్ని పూర్వపు విజయ ట్యుటోరియల్ ప్రిన్సిపాల్ ఎర్రి స్వామి, నూర్ భాషా దూదేకుల సంఘం పట్టణ అధ్యక్షులు తయ్యబ్, నూరానీ మందుల దుకాణం యజమాని కరీం ద్వారా బాధితులకు అందజేశారు. ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను గుర్తించి పయ్యావుల సోదరులు ఆర్థిక చేయూత అందజేయడం హర్షనీయమని నూర్ భాషా దూదేకుల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసుల కు బాధితులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దస్తగిరి, భాష, పెట్రోల్ బంక్ బాబు, విడపనకల్లు నూర్ భాషా సంఘం మండల అధ్యక్షులు, షాషావలి, భారే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమం పరిశీలించిన మండల అధికారులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండలంలోని బెలుగుప్ప 1 మరియు 2, ఎర్రగుడి, ఆవులెన్న, శీర్పి, విరుపాపురం గ్రామ పంచాయతీ లలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో లబ్దిదారులకు సచివాలయం సిబ్బంది ద్వారా అందిస్తున్న పని తీరును మండల అధికారులు ఎంపిడిఓ సుబ్బ రాజు, తహశీల్దారు హరినాథ రావు పర్యవేక్షించారు. అధికారుల వెంట పంచాయతి కార్యదర్శులు రవి కుమార్, పాండు, శమంతక మణి మరియు సచివాలయ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియూ ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు ఏప్రిల్, మే మరియు జూన్ – 2024 నెలల్లో గ్రామ సచివాలయం సిబ్బంది ద్వారా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ప్రభుత్వము నుండి వచ్చిన ఆదేశాలకు లో బడి సక్రమంగా లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేయాలనీ, మంచానికే పరిమితమైన పెన్షన్ దారులకు మరియు శాశ్వత దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందనీ, పెన్షన్ పంపిణీ కార్యక్రమంనకు 6వ తేదీ చివరి తేదీని లబ్ధిదారులు అందరూ ఈ 3 రోజుల్లో పెన్షన్స్‌లను తీసుకోవాలని పెన్షన్ లబ్ధిదారులను కోరడమైనది. ఈ సాయంత్రం 5.00 గంటల ఆన్లైన్ వివరాల మేరకు, బెలుగుప్ప మండలంలో మొత్తం పెన్షన్లు – 5902, ఇందులో 5132 పెన్షన్ లను సచివాలయ సిబ్బంది ద్వారా విజయవంతంగా 86.95% పూర్తి చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

## వైసిపిని వీడి టిడిపిలో చేరిన 10కుటుంబాలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం జంగాలపల్లి గ్రామం నుండి రమేష్ యానిమేటర్ సన్నాయప్ప, రంగస్వామి, బాబు, గంగప్ప, శివన్న, జయప్ప, జూలప్ప, సుధాకర్, వెంకటరెడ్డి తదితర వైసీపీ కుటుంబాలు పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సవితమ్మ వారిని కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

### వాలంటీర్ల లోటు కనిపించనంతగా...

## పింఛన్ల పంపిణీ పూర్తి

### పింఛన్ల పంపిణీలో సచివాలయాలు, ఇతర ప్రభుత్వ సిబ్బంది చర్యలు భేష్





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల వద్ద ఎక్కడా వాలంటీర్ల లోటు కనిపించనంతగా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని దాదాపుగా ప్రభుత్వ సిబ్బంది పూర్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన పింఛన్ల పంపిణీ ప్రక్రియ రెండో రోజు గురువారం సాయంత్రానికి దాదాపు లక్ష్యానికి చేరుకుంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఎంపీడీవో అమృతరాజ్ ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ సాయంత్రానికి ముగించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో మండలంలో ఆమిద్యాల, రాకెట్ల, నింబగల్ , నెరమెట్ల, రాయింపల్లి, వెలిగొండ, షేక్షానిపల్లి, లత్తవరం తో పాటు మిగతా సచివాలయాల్లో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఎలాంటి ఆప సోపాలు పడకుండా పింఛన్ల సొమ్ము అందుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. మొదట్లోనే అన్ని సచివాలయాల వద్ద పించను దారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది షామియానా, తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంచారు. రెండు రోజుల క్రితం ( ఏప్రిల్ 3) పంపిణీ చేయాల్సిన పింఛను సొమ్ము ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల తరువాత సచివాలయ ఖాతాల్లో జమ చేయడంతో రాత్రి ఎనిమిది గంటల దాకా లబ్ధిదారులు సచివాలయాల వద్ద పింఛన్లు అందుకున్నారు. కొన్ని సచివాలయాల్లో సిబ్బంది తొలిరోజే దాదాపు పంపిణీ పూర్తి చేయడంలో సపలికృతమయ్యారు. కొన్ని చోట్ల వైకాపా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు సచివాలయాల వద్ద కు వెళ్లి రాజకీయంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నించినా, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, మిగతా లబ్ధిదారులు వారి మాటలు పట్టించుకోకుండా పింఛను అందుకుని వెళ్లిపోయారు. ఎట్టకేలకు సచివాలయాలు, ఇతర ప్రభుత్వ సిబ్బంది పింఛను పంపిణీ లక్ష్యాన్ని పూర్తిచేసి లబ్ధిదారుల చేత భేష్ అనిపించుకున్నారు. రెండో రోజు సాయంత్రం నాలుగు గంటల సమయానికి లబ్ధిదారులకు 90 శాతం పింఛన్ల ను సిబ్బంది ఎలాంటి అవాంతరాలు లేకుండా ఇచ్చేశారు. మండలంలో 10,390 పింఛన్లకు గాను సాయంత్రానికి 8985 పింఛన్లను పంపిణీ చేశారు. మూడో రోజు శుక్రవారం సచివాలయ సిబ్బంది నడవలేని వారు, మంచానికే పరిమితం అయిన వారి ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కి చర్యలు చేపట్టమన్నారు.

### కేతిరెడ్డి కబ్జా రాజకీయాలకు

## లెక్కలు చెప్పడానికే వచ్చా..

మొదటి పేజీ తరువాయి



కొండలను, చెరువులను కూడా వదలకుండా దోచేశాడని ఆయన విమర్శించారు. ప్రతి పనికి పర్సెంటేజీలు వసూళ్లు చేస్తూ ధర్మవరం ప్రజలను పీల్చి పిప్పిచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కొనాలన్నా, అమ్మాలన్నా, కొత్త ఇళ్లు కట్టలన్నా, రిజస్ట్రర్లు చేయాలన్న, చివరికి రైల్వే క్యాంటిన్లో వసూళ్లు చేస్తూ కమిషన్ల కేటురెడ్డిగా మిగిలిపోయారన్నారు. గుడ్మార్నింగ్ నిర్వహిస్తుంటే బయట వ్యక్తులు ప్రజల పక్షాన నిలుస్తున్నారని అనుకున్నారని తీరా చూస్తే గుడ్ మార్నింగ్ నిర్వహిస్తూ ఎక్కడెక్కడాఖాళీస్థలాలకు... భూములకు ఎసరు పెట్టి బారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు. వాటన్నింటికి చరమగీతం పాడి ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిం చడానికి ప్రత్యేక ప్రణాళికతో వచ్చానన్నారు. పాండురంగ స్వామి, చెన్నకేశవస్వామిసాక్షిగా చెబుతున్నా నీతి, నిజాయితీగా పనిచేసి ధర్మవరాన్ని అన్ని రకాల అబివృద్ధి పథంవైపు నడిపించడమే తనప్రధానద్యేయమన్నారు. తన విజయానికి పరిటాలశ్రీరామ్ కంకణం కట్టుకుని పనిచేస్తుండటం మరచిపోలేని అనుభూతిని కల్గిస్తోంద న్నారు. అంతేకాకుండా వరదాపురం సూర్యనారాయణ, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్రెడ్డిలు కూడా తన విజయానికి అండగాఉంటానన్నారు. జగన్ దోపీడి. అవినీతి రాక్షసపాలనలో మునిగిపోయారన్నారు. ఐదేళ్లకాలంలో ఏ ఒక్కరోజైన జగన్ ప్రజల వద్దకు వచ్చారా అంటూ ప్రశ్నించారు. ఆయన పాలనంతా పరదాల మాటునే సాగిందని ఆయన వ్యంగోకు లు విసిరారు. చేనేత వ్యవస్థను పటిష్టపరచడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తున్నామన్నారు.

**సత్యకుమార్ను గెలిపించడమే నా బాధ్యత: పరిటాలశ్రీరామ్:**–ఎమ్మెల్యే కేతిరెడ్డి అవినీతి కోటను కూల్చడానికే సత్యకుమార్ యాదవ్ ధర్మవరంకు వచ్చా రని టీడీపీ నియోజ కవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. అన్ని అంశాలపై అవగా హన చేసుకున్నా తరువాతనే సత్యకుమార్ ధర్మవ రంకు వచ్చారన్నారు. సత్యకుమార్ రాకతో ఇప్పటికే ఢిల్లీలోధర్మవరం పేరు వినిపించిందని గెలిచిన తరువాత ఈపేరు నిత్యం హస్తినలో వినిపిస్తుండాలన్నారు. మహిళలకు ఉపాధి, ముస్లీంలకు సమస్యగా నిలిచిన కబరస్తా, హిందువుల స్మశానవాటిక సమస్యతోపాటు రైతు, చేనేత సమస్యలను పరిష్కరించడమే సత్యకు మార్ ప్రథమ లక్ష్యమన్నారు. ఇక్కడ వ్యాపారంలోకి రాజకీయాలు తీసుకువచ్చి హింసించే వైఖరి ఉండబోదన్నారు. సత్యకుమార్ నన్ను ప్రతి టీడీపీ కార్యకర్త బాధ్యతగా తీసుకుని గెలిపించాల్సిన అవశ్యకత ఉందన్నారు.

**ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించండి :** బీకేపార్థసారధి–హిందూపురం ఎంపీ పార్లమెంటుస్థానం నుంచి తనను, ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా సత్యకుమార్యాదవ్ను అత్యధిక యాదవ్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి చట్టసభలకు పంపాలని ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారధి ప్రజలను అభ్యర్థించారు. పింఛన్ల పంపిణీ వ్యవహారం లోజగన్ ప్రభుత్వం ఎన్నికుయుక్తులు పన్నిన టీడీపీ ప్రభుత్వం అధికారంలో రావడంఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్రనాయకుడు విష్ణువర్థన్రెడ్డి, టీడీపీ నాయకుడు ఎల్ నరేంద్రచౌదరి, కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, బీజేపీఉభయ జిలాల్ల అధ్యక్షులు శేఖర్, శ్రీనివాసులు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కమతం కాటమయ్య, గోనుగుంట్లవిజయ్కుమార్, నాయకులు చిగిచెర్ల ఓబిరెడ్డి, బీమనేని ప్రసాదానాయుడు పాల్గొన్నారు.

## మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని నరసాపురం గ్రామంలో ఉద్యాన అధికారి కృష్ణ తేజ, మామిడి పంటలను పరిశీలించి ఏప్రిల్ మాసంలో మామిడిలో తీసుకోవాల్సినటువంటి సస్యరక్షణ చర్యలు మరియు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. కాయ కోతకు 30–40 రోజుల ముందు నీరు పెట్టడం ఆపితే కాయ నాణ్యత పెరుగుతుంది. పండు ఈగ ఆశించే తోటల్లో 2 మి.లీ. మలాథియాన్ మరియు 2 మి. లీ. మిథైల్ యుజినాల్ లీటర్ నీటికి కలిపి ఎర్ర ద్రావణం తయారు చేసుకొని ఒక్కొక్క ప్లాస్టిక్ పళ్లెంలో 250 మి.లీ పోసి ఎకరాకు నాలుగు చోట్ల ఉంచాలి. వేప గింజల కషాయం 5% ప్రతి 10 రోజులకు ఒకసారి ఏప్రిల్ మే నెల వరకు అనగా మామిడి పండ్లకోతకు 15 రోజుల ముందు వరకు పిచికారి చేయాలి. చల్లటి వేళల్లో మాత్రమే కాయల్ని కోయాలి. కాయలను 5–7 సెం. మీ. తోడిమతో కోసి పూర్తిగా సొన కారేవరకు తలకిందులుగా ఉంచి కాయలకు సొన అంటకుండా జాగ్రత్త పడాలి. దూరప్రాంత రవాణా కొరకు కాయలను కోసిన 10 గంటల లోపల శీతల గిడ్డంగులలో (12.5సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత మరియు 80–90% తేమ వద్ద) నిల్వ ఉంచాలి. కాయ కోత అనంతరం చెట్టుకు 15 రోజుల విశ్రాంతి ఇచ్చి తదుపరి చర్యలు చేపట్టాలి. ఇందులో ఆర్.బి.కే సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మెట్టు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలం పులకుంట గ్రామం వాస్తవ్యులు లేట్ దేవేంద్రరెడ్డి, కుమారుని వివాహానికి మెట్టు గోవిందరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పండితుల వేదమంత్రాలతో ఒకటైన మీ దాంపత్య జీవితం వందేళ్లు హాయిగా సాగిపోవాలని రాయదుర్గం నియోజకవర్గం ఎస్ ఆర్‌సి పి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, నేత్ర పల్లి కాంట్రాక్టర్ క్లాస్ వన్ కాంతరెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం గుమ్మగట్ట మండలం పులకుంట దేవేంద్రరెడ్డి ఆహ్వానం మేరకు నూతన వధూవరులు ఆశీర్వదించి మీ దాంపత్య జీవితంలో ఎలాంటి పొర పొచ్చాలకు తావివ్వకుండా అన్యోన్య జీవితాన్ని సాగించాలని ఆయన నూతన వధూవరులకు తెలిపారు. మీ కొత్త జీవితంలో ఎలాంటి సమస్యలు రాకుండా మీ ముందు తరాల వారికి మీ దాంపత్య జీవితం కొనసాగాలని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో గౌని ఉపేంద్ర రెడ్డి, మాధవరెడ్డి, కలుగోడు లక్ష్మీకాంతరెడ్డి, వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మర్తాడులో భారీ చోరీ

- పట్టపగలు దోచుకెళ్లిన దుండగులు
- మాజీ సర్పంచ్ ఇంట్లో ఘటన
- అరకిలో బంగారు, 1.5 లక్షల నగదు అపహరణ





**అనంతపురం క్రైం/గార్లదిన్నె, మేజర్ న్యూస్ :** జిల్లాలోని సింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంలో భారీ చోరీ జరిగింది. మాజీ సర్పంచ్ ఇంట్లో పట్టపగలు గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మాజీ సర్పంచ్ భార్య తులసమ్మ సమీప గ్రామమైన తిమ్మంపేటకు శుభకార్యానికి వెళ్ళింది. దీంతో కాపు కాసిన దుండగులు పట్టపగలు ఇంటిలోకి చొరబడి ఒకటిన్నర లక్ష నగదు తో పాటు, అరకిలో బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. ఈ అంశంలో పోలీసులు వివరణ కోరగా కేవలం 27 తులాలు మాత్రమే బంగారు చోరీకి గురైందని సీఐ శ్రీధర్ తెలిపారు. దీంతో చోరీకి సంబంధించి భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి బిజెపి జనసేన కూటమి పార్టీని బలపరుద్దాం : అంబికా లక్ష్మీనారాయణ

### జేసీ ప్రభాకర్ రెడ్డిని కలసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** బిజెపి కూటమి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ గురువారం తాడిపత్రి పట్టణంలో జెసి నివాసంలో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ని కలిశారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ జెసి నివాసంకి రావడంతో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి అభ్యర్థుల పసుపు శాలువాతో ఆయనను సన్మానించారు. నియోజకవర్గంలో అధిక మెజారిటీ రావాలని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని ఎంపీ కోరారు. అనంతరం జిల్లా రాజకీయల పై పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి పార్టీ అధిక మెజారిటీతో రావడమే లక్ష్యంగా ఎమ్మెల్యే అభ్యర్థులు కార్యకర్తలతో కలిసి ప్రజల్లో కి వెళ్లి ప్రచారం ముమ్మరం చేయాలని ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డితో కలిసి జిల్లా రాజకీయాలపై చర్చించారు. అనంతరం జెసి నివాసంలో ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, జెసి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వడదెబ్బ సోకకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విపరీతమైన వేసవి ఎండల నేపథ్యంలో విద్యార్థులు వడదెబ్బ సోక కుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్ అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాగులపాడు మండల పరిషత్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఎండల్లో బయట తిరగకూడదని, ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే అత్యవసరమైన పనులు చేసుకోవాలని తెలిపారు. వృద్ధులు, పిల్లలు తమ ఇళ్లకే పరిమితం కావాలన్నారు. సూర్యకిరణాలు శరీరంపై పడకుండా తలపై గొడుగు, టోపీ లాంటి సదుపాయాలను సమకూర్చుకోవాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభ్యమయ్యే ఒఆర్ఎస్ ద్రావణాన్ని తాగాలని తెలిపారు. తలనొప్పి, అలసట, ఒళ్ళు నొప్పులు, వాంతులు, జ్వరం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ప్రాథమిక వైద్యం పొందాలన్నారు. ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలితే ప్రాణాపాయం జరగవచ్చని అందుకే ప్రజలందరూ అప్రమత్తత పాటించాలని చెప్పారు. తప్పనిసరిగా బయటికి వెళ్ళవలసి వస్తే కాటన్ దుస్తులు వదులుగా ఉండేలా ధరించాలని దిశా నిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నల్లటి దుస్తులు ధరించరాదని, మంచినీరు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భార్గవి, జయలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నడవలేని వృద్ధులు, వికలాంగులకు ఇళ్ల వద్దనే పింఛన్ పంపిణీ

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా నరసింహారెడ్డి అక్కడ ఉన్న వృద్దులతో ఫించన్ల పంపిణి ఏవిధంగా, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా , సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి ఆరా తీశారు. పింఛన్ దారులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా ప్రశాంతంగా, సజావుగా పంపిణి కార్యక్రమం పూర్తి చేయాలని ఉద్యోగులకు సూచించారు. అనంతపురం రూరల్ మండలంలో మొత్తం 35 సచివాలయాల పరిధిలో మొత్తం 17,816 ఫించన్‌దారులు ఉండగా, గురువారం సాయంత్రానికి 5 గంటలకు 80శాతంకు పైగా పింఛన్లు పంపిణి పూర్తయిందని, రాత్రి 7 గంటల వరకు పంపిణి ఉంటుందని, మిగిలినపోయిన వారికి ఫించన్ సొమ్మును పంపిణి చేయాలని ఆయన సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ నారాయణపురం పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### 7 గంటలకే సచివాలయాలకు చేరుకున్న ఫించన్‌దారులు

రూరల్ మండలంలోని పలు సచివాలయాలకు గురువారం ఉదయం 7 గంటల నుంచే ఫించన్ సొమ్ము కోసం వృద్దులు, వితంతువులు, వికలాంగులు చేరుకున్నారు. 10 గంటల సమయానికి ఫించన్ దారుల సంఖ్య మరింత పెరిగి బారులు తీరారు. ఒక్కసారిగా వందలాది మంది ఫించన్‌దారులు తరలిరావడంతో సచివాలయ ఉద్యోగులు ఒత్తిడికి లోనయ్యారు. మండలంలోని పలు సచివాలయాలకు పింఛన్ సొమ్ము ఆలస్యంగా అందడంతో ఫించన్ల పంపిణి ఆలస్యంగా ప్రారంభమైంది.అయితే ఉదయం ఫించన్‌దారులు సచివాలయాల వద్ద బారులు తీరినా సాయంత్రానికి మాత్రం దాదాపు 80శాతానికి పైగా పూర్తి చేశారు. సచివాలయాల వద్ద పంచాయతీ అధికారులు ఫించన్‌దారులకు షామీయానాలు ఏర్పాటు చేసి నీడ సౌకర్యం, తాగునీటి వసతి కల్పించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన అమిలినేని

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కేపీ వెంకటేషులు ఆహ్వానం మేరకు శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన అయన మేనల్లుడు సాయి కృష్ణ వెడ్స్ అనూష ల వివాహ వేడుకకు టీడీపీ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ టీడీపీ నాయకుడికి నివాళి అర్పించిన ధర్మతేజ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం నూతిమడుగు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గురుమూర్తి తండ్రి సీనియర్ నాయకుడు సుబ్బరాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, అల్లుడు దేవినేని ధర్మతేజ గ్రామానికి వెళ్లి ఆయన భౌతకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి టీడీపీ పార్టీ తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పార్టీ గెలుపు కోసం పని చేస్తాం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం పాలవేంకటాపురం గ్రామానికి చెందిన బీసీ నాయకులు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో తరలి వచ్చి కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అల్లుడు దేవినేని ధర్మతేజను కలసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన సురేంద్ర బాబు గెలుపుకోసం కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.



## పరిశ్రమలు వస్తేనే ఉపాధి లభిస్తుంది

### గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తాం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండల పరిధిలోని పెరుగుపాళ్యం గ్రామంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, సోదరుడు ఎర్రిస్వామి, సోదరి రాధామాధవి, కుటుంబ సభ్యులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, కాలనీలలో విద్యుత్ సౌకర్యం, వీధి బల్బులు వేయించి గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి చేసి పల్లె ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెన్నహోబిలం క్షేత్రంలో ఐమాక్స్ దీపాల సొబగులు

**అనంత కెనరా బ్యాంక్ సౌజన్యంతో రూ.1.71లక్షల నిధులు ఖర్చు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పరిసరాలు ఐమాక్స్ విద్యుత్ దీపాల సొబగులతో నూతన శోభను సంతరించుకున్నాయి. అనంతపురం కెనరా బ్యాంక్ సహకారంతో రూ.1.71లక్షలతో ఐమాక్స్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ గురువారం తెలిపారు. దీంతో క్షేత్రం ఐమాక్స్ దీపాలతో వెలుగులీనుతోంది. రాత్రి వేళల్లో ఆలయ తూర్పు, ఉత్తర ద్వారాల వైపు చీకటి తెరలు తెంచి వెలుగులతో విరాజిల్లుతోంది. ఐమాక్స్ విద్యుత్ దీపాల ఏర్పాటుతో భక్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ పెన్నహోబిలం క్షేత్రంలో చుట్టూ మరో మూడు ప్రాంతాల్లో ఐమాక్స్ విద్యుత్ దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఐమాక్స్ విద్యుత్ దీపాల ఏర్పాటుతో రాత్రి సమయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడేందుకు అవకాశం ఉండదని హర్షం వ్యక్తం చేశారు. ఐమాక్స్ విద్యుత్ దీపాల ఏర్పాటుకు తమ వంతు సహకారం అందించిన అనంతపురం కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి, బ్యాంకు సిబ్బందికి దేవదాయ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు.

## జగనన్న నోట.. మరోసారి వీరా మాట

- అండగా నిలబడదాం.. మెజార్టీతో గెలిపిద్దాం.
- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** బస్సు యాత్రలో భాగంగా గురువారం శ్రీకాళహస్తిలో డ్రైవర్లతో సమావేశమైన జగనన్న మరోసారి వీరాంజనేయులు గురించి ప్రస్తావించారు. ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం ఇవ్వాలన్నదే ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. జగనన్న దీవెనలతో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు కోరారు. యల్లనూరు మండలం వేములపల్లి, నిట్టూరు, మేడికుర్తి, పెద్ద మల్లేపల్లి, పీఎం.కొండాపురం, తిరుమలాపురం గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా నీరాజనం పలుకుతూ స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వంలో అందిన లబ్ధిని ఆయా కుటుంబాలకు వివరించారు. పేదవాడిగా మీ ముందుకు వస్తున్నా, మీ సేవకుడిగా పని చేస్తాను, రానున్న ఎన్నికలలో "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విన్నవించుకున్నారు. ఎం. వీరాంజనేయులు మాట్లాడుతూ.. సీఎం జగనన్న చేసిన సంక్షేమ పాలన ముందు ఎన్ని పార్టీల కలయికతో చంద్రబాబు నాయుడు కలిసి వచ్చినా టీడీపీకి ఓటమి తప్పదన్నారు. రాష్ట్రాన్ని 14 ఏళ్లు పాలించిన చంద్రబాబు ఒక్కరోజైనా పేదల కోసం ఆలోచన చేయలేదన్నారు. ఆరువందల హామీలిచ్చి వాటిని గాలికొదిలేసారని, మహిళలకు చంద్రబాబు ఎగ్గొట్టిన సున్నా వడ్డీ, రుణమాఫీ వంటి బకాయిలను జగనన్న తీర్చారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని జగనన్న సంక్షేమాభివృద్ధి పథంలో నడిపిస్తే టీడీపీ మాత్రం వారి జేబులు నింపుకున్నారన్నారు. గ్రామాల్లో అవ్వాతాతలకు ఇంటి దగ్గరకు పింఛన్లు ఇవ్వకుండా చేసిన చంద్రబాబు నాయుడుకు ఓటు రూపంలో బుద్ధి చెబుతాం అంటున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్ ను చేసుకోవడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ టెస్టులు ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం బెల్ట్ పరీక్ష కార్యక్రమం యునైటెడ్ షొటొ ఖాన్ కాన్ కరాటే టు ఇండియా కరాటే మాస్టర్ షాకీర్ అధ్యక్షతన నిర్వహించారు. మనల్ని మనం కాపాడుకునేందుకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు చదువుతో పాటు కరాటే కూడా అవసరమని, స్కూల్ గేమ్స్ లో రాబోయే రోజుల్లో కరాటే అని కూడా చేర్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం మురళీ కృష్ణారెడ్డి చేతుల మీదుగా బెల్ట్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ చాందిని, అలైహా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మొద్దు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ప్రసన్నాయపల్లి పంచాయతీలోని అయ్యవారిపల్లి గ్రామ రైతులకు సంబంధించిన పొలాల్లోకి వెళ్లేందుకు దారి లేదని మాజీ మంత్రి సునీత దృష్టికి తీసుకుని రాగా తన సొంత ఖర్చులతో దారి వేయిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ హయాంలో 2.50కోట్లతో రోడ్ కమ్ చెక్ డ్యాం నిర్మించామని గుర్తు చేసారు. అలాగే స్మశానానికి వెళ్లే దారి గురించి ప్రజలు అభ్యర్థించగా.. అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని.. అలాంటి పాలన పోయి అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆమె అన్నారు. ప్రస్తుతం పింఛన్ల పంపిణీ విషయంలో టీడీపీ పై వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని దీనిని ఎవరూ నమ్మవద్దని ఆమె సూచించారు. పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని.. రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రమే తాము వ్యతిరేకమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లు కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని.. ఇందులో టీడీపీ ప్రమేయం ఏముందని ప్రశ్నించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారని.. గ్రామంలో సగటున 45 మంది పింఛన్ తీసుకొనే వారు ఉన్నారన్నారు. రోజుకు 20 పింఛన్లు ఇస్తే ఇంటింటికీ వెళ్లి రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అది మానేసి తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేస్తే దానిని ప్రజలు నమ్మరని పరిటాల సునీత స్పష్టం చేశారు.



### ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల తీరు ఇంకా మారలేదు

ఎన్నికల కోడ్ వచ్చినా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల తీరు ఏ మాత్రం మారలేదని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎన్ని బెదిరింపులు చేసిన నా పయనం పరిటాల కుటుంబంతోనే అని శివారెడ్డి చెప్పారని సునీత అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ఇంకా గ్రామాల్లో బెదిరింపులు, దౌర్జన్యాలు చేస్తున్నారని.. మా పార్టీలో చేరిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

### చెన్నేకొత్తపల్లి మండల వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరిక

చెన్నేకొత్తపల్లి, ఆత్మకూరు మండల కేంద్రాలకి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత వారికి తన క్యాంప్ కార్యాలయంలో కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే సోదరుల బెదిరింపులకు ఎవరూ భయపడాల్సిన పని లేదని.. మీకు మేము అండగా ఉన్నామని సునీత స్పష్టం చేశారు. పార్టీలోకి చేరిన వారిలో చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన ఎస్.వెంకట్రాముడు, ఎస్.రమాదేవి, బ్రాహ్మణి, లక్ష్మీదాస్, అవినాష్, రాజు, రాణి, వడ్డి రాజు, ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సుబ్బర నారాయణప్ప, సుబ్బర పవన్ తదితర 10కుటుంబాల వారు ఉన్నారు.

## జగన్‌నే మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలి

- వాలంటీర్ల సేవలను అడ్డుకున్నది చంద్రబాబు
- వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పండి : వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి
- యలగలవంక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే
- అపూర్వ స్వాగతం పలికిన గ్రామ ప్రజలు, మహిళలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎక్కడా అవినీతి లేకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఐదేళ్ల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించారని, ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని యలగలవంక తాండ, యలగలవంక గ్రామాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం గ్రామంలో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవన్నారు. జగన్ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంటే చంద్రబాబు నాయుడు వాటిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. నాడు జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలను మోసం చేశారు నేడు వలంటీర్ల సేవలు అడ్డుకుని మరోసారి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వెల్లడించారు. ప్రజా వ్యతిరేకంగా కార్యకలాపాలు చేస్తున్న తెలుగుదేశం పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా గట్టిగా బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపిపి పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు శివ లింగప్ప, జెసి ఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు మచ్చన్న, జడ్పిటిసి మమత త్రిలోక రెడ్డి సర్పంచులు నాగవేణి, శోభాబాయి, ఎంపిటిసి సురేష్, యలగలవంక తాండా నాయకులు బాబు నాయక్, రమేష్ నాయక్, చందు నాయక్, చంద్ర నాయక్, శంకర్ నాయక్, భాస్కర్ నాయక్ దేవదాస్ నాయక్, చరణ్ నాయక్, వేణుగోపాల్ నాయక్, ప్రభాకర్ నాయక్, గుండాల నాయక్ యలగలవంక నాయకులు తిమ్మరాజు, తిమ్మారెడ్డి, సుదర్శన్ రెడ్డి, లేపాక్షి, మారుతి, ఇతర వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్ మాటున.. భూ"మే(నే)త"లు!

మొదటి పేజీ తరువాయి

### ఉదాహరణగా ఒకటి తీసుకుంటే...

అది ఏదైనా సరే ఒక భూమిని ప్లాట్లు గా విభజించి క్రయ, విక్రయాలు జరపాలన్న ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా స్థానిక పంచాయతీ అనుమతి పొందిన తర్వాత అహుడా అనుమతి తప్పనిసరి. ఆయా శాఖలకు పన్ను రూపేణా చెల్లించాల్సింది చెల్లించి, ప్రజా ప్రయోజనార్థం వదలాల్సిన మిగులు భూమి, మొత్తం భూమిలో 14% వదలకుండా దాదాపు 6 ఎకరాల్లో భూ "వ్యాపారం చేస్తున్న సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది..

### మరిన్ని వివరాలను పరిశీలిస్తే...

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లి పొలం సర్వేనెంబర్ 14/1 లో కొందరు వైసీపీ పార్టీ ముసుగులో మొత్తం 6.90 ఎకరాల్లో భూమిని చదును చేసి ప్లాట్లుగా మార్చి క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడ రమారమీ సెంటు విలువ దాదాపు రూ.పది లక్షల వరకు ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధర నిర్ణయించడం విశేషం. అయితే ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి పంచాయతీ నుండి పొందాల్సిన అనుమతి పొందకుండా, అహుడా నుండి పొందాల్సిన అనుమతి పొందకుండా, ప్రజా ప్రయోజనార్థం వదలాల్సిన స్థలం వదలకుండా, ఇలా పూర్తిగా నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వేసి క్రయవిక్రయాలు జరుపుతున్నారని మేజర్ న్యూస్‌కు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ విషయంపైనే మార్చి 21న ప్రముఖంగా మేజర్ న్యూస్ ఒక కథనాన్ని ప్రచురించింది. అయితే భూ 'అ వ్యాపారులు పొందుపరచిన సర్వే నంబరు ఒక్కొక్కటి ఒక్కోరకంగా పొందపరిచి విక్రయాలు జరిపినట్లు సమాచారం.

### ప్రజా ప్రతినిధి పేరుతో పంచాయతీ కార్యదర్శి రూ.కోటి వసూలు?

రాప్తాడు నియోజకవర్గం ముఖ్య ప్రజా ప్రతినిధి పేరు చెప్పి స్థానిక పంచాయతీ కార్యదర్శి రూ . కోటి రూపాయల మేర ఆ వెంచర్ దారులతో వసూలు చేసినట్లు సమాచారం. అందువల్లే ఆయన పరిధిలో అనధికారిగా వెంచర్ ఏర్పాటు అవుతున్న ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిసింది. స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి, అహుడా అధికారులకు కూడా ఈ అనధికారిక వెంచర్‌లో వాటాలు ఉన్నాయని సమాచారం. అయితే జిల్లా ఉన్నత అధికారులు దర్యాప్తు సంస్థలు ఈ వెంచర్ విషయంలో ఏ మేరకు స్పందిస్తారో, ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. మరింత సమాచారంతో మీ మేజర్ న్యూస్ మరో కథనంలో. ఈ అనధికారిక వెంచర్లో ఎవరెవరికి ఇంకా వాటాలు ఉన్నాయి, ఈ విషయం ఆ వైసీపీ పార్టీ ముఖ్య నేతలకు తెలుసా, ఎన్నికల సమయంలో తాయిలాల్లో భాగంగా ఇది ఆ ముఖ్యుల సమక్షంలోనే ఇదంతా నడుస్తుందా? అన్నది కూడా తెలియాల్సి ఉంది.



## వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదు

### – పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : వాలంటీర్ వ్యవస్థలకు తెలుగుదేశం పార్టీ ఎన్నడూ వ్యతిరేకం కాదని జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు మీట రాజకీయాలకు తెర లేపారని, విధులు నిర్వహించకుండా రాజకీయా లు చేసే వాలంటీర్లకు మాత్రమే తెలు గుదేశం పార్టీ వ్యతిరేకమని, సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నిబద్ధత నిజాయితీ కలిగిన వాలంటీర్లకు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంలో వారి సేవలు వినియోగిం చుకుంటామన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల తో డ్రామాలు ఆడిస్తూ టీడీపీ పై నిందలు వేస్తూ చంద్రబాబు పై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నావా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. మీరు బటన్ నొక్కి డబ్బులు అన్ని పేదలకు చెందిన పించన్లు డబ్బులు మరి ఆ డబ్బులు ఎక్కడికి దారి మళ్లించారో చెప్పాలని డిమాండ్ చేశారు. సచివా లయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. మరి పింఛన్ల పంపిణీకి సచివాలయం ఉద్యోగులు మీకు సమర్థులు కారా లేక వారి మీద నమ్మకం కుదరక అప్పగించడం లేదా జగన్. పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో కొత్త డ్రామాకు తెరదీసి, వారితో ఇలాంటి పనికిమాలిన రాజకీయాలు ఆడుతున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలే బంగాళాఖాతంలో కలుపుతార అన్నారు.

### రేపు సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో

## సీతమ్మ సారె సమర్పణ కార్యక్రమం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రామాయణ కథా నాయకీ అయోనిజ భూమాత పుత్రిక, మహా సాధ్వి శ్రీ రాముని పట్ట మహిషి అయిన సీత దేవి గురుంచి తలచుకోడమే పుణ్యం అని, అటువంటి లిసీతాదేవికి 60 సంవత్సరాలకు ఒక సారి వచ్చేటువంటి జన్మ నక్షత్రం శోభకృత నామ సంవత్సరం (పాల్గుణ మాసం) ద్వాదశి రోజున కొత్త ఊరు అమ్మవారి శాలలో సీతమ్మకు సారె సమర్పణ కార్యక్రమం సాయి ట్రస్ట్ ఆద్వర్యంలో రాష్ట్రము లోనే మొట్ట మొదటి సారిగా నిర్వహించు చున్నారని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఉదయం 8 గం.ల నుండి శ్రీ రామ దండు వారిచే 108 సార్లు తారక మంత్ర పారాయణం అనంతరం చిన్న జీయర్ స్వామి వారి శిష్య బృందం చే సీతారాములకు ఎదుర్కోలు ఉత్సవం, కళ్యాణం, పట్టాభిషేకం, జరుగుతుందని అనంతరం 11 గం.ల నుండి ప్రతి మహిళా చే వారి ఇంటి నుండి తెచ్చిన సారె ను సమర్పించే కార్యక్రమం, మహా మంగళ హారతి, ప్రసాద వినియోగం, నారాయణ సేవ జరుగుంతుందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారాముల కృపకటాక్షాలకు పాత్రులు కావాలని విజయసాయి కుమార్ తెలిపారు.

## పింఛన్ కోసం వృద్ధుల ఇబ్బందులు..

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్ట పల్లి గ్రామంలో వృద్ధులు వికలాంగులు వితంతువులు పింఛన్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురువారం సచివాలయ సిబ్బంది శ్రీలత అక్కడికి వచ్చి పింఛన్ పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. దీంతో ఆ గ్రామంలో పింఛన్ లబ్ధిదారులు ఒక్కసారిగా అక్కడికి చేరుకొని కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఆమె పింఛన్ అరాకొరగా ఇచ్చి మధ్యలోనే ఆపేసింది. లబ్ధిదారులు పింఛన్ ఇవ్వాలని అడగగా సచివాలయానికి వచ్చి పింఛన్ తీసుకోవాలని ఆమె చేసి చెప్పింది. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం తర్వాత అదనంగా ఇంకొకరిని సచివాలయ సిబ్బందిని అక్కడికి రప్పించి పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులు వికలాంగులు మాట్లాడుతూ, వాలంటరీ ఉంటే తమ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇచ్చేవారని ఇప్పుడు వారు లేకపోవడంతో ఇలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని తెలిపారు. అధికారులు చొరవ తీసుకొని సకాలంలో పింఛన్ చెల్లించాలని వారు కోరారు.



# మద్యం, మనీ, మత రాజకీయాలు ఇక చెల్లవు..

### – సిద్ధమంటూ యాత్రలతో ప్రజలను మరోసారి మోసం చేయడం సిగ్గుచేటు – టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నిర్ణయానికి వచ్చేసారు

### – మీరెన్ని కుతంత్రాలు పన్నినా విజయం మాదే – కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్





**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** గత ఎన్నికల సమ యంలో జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అం టూ ప్రజల ఓటుతో గెలుపొంది అధికారం లోకి వచ్చాక ప్రజలను నిలువునా మోసం చేశారని, మళ్లీ సిద్ధం యాత్ర లంటూ మరో సారి ప్రజలను మోసం చేయడానికి యాత్రలు చేస్తున్నారంటే టిడిపి, బిజెపి, జనసేన కూట మి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మండి పడ్డారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్ నందు గాండ్లపెంట తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశాన్ని మాజీ సింగల్ విండో అధ్యక్షులు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, మండల కన్వీనర్ సీ.ఎం కొండయ్య, మండల తెదేపా నాయకుల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, తెదేపా సీనియర్ నాయకులు పివి పవన్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నుండి ఫంక్షన్ హాల్ వరకు ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, పి.వీ పవన్ కుమార్ రెడ్డి, కార్యకర్తల ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ మద్యం, మని, మత రాజకీయాలు ఇకపై చెల్లుబాటు కావని తెలి పారు. అదేవిధంగా ఒకటవ తేదీన అందిం చాల్సిన పెన్షన్లు ఖజానా ఖాళీ అవడం తో సకాలంలో పెన్షన్ అందించకపోగా అందుకు ప్రతిపక్షమే కారణమని వైకాపా నాయకులు మాట్లాడడం హాస్యాస్పద మన్నారు. మార్చి 30వ తేదీన 6వేల కోట్లు, 31వ తేదీన 1200 కోట్లు రూపాయలను వైకాపా మద్ద తుదారులైన కాంట్రాక్టర్లకు పెండింగ్ బల్లులు చెల్లించడం ద్వారా ఖజానా ఖాళీ అయిందని, తద్వారా పెన్షన్ల పంపిణీకి డబ్బులు లేక ఈ విధంగా ప్రతిపక్షా లపై అర్ధరహిత ఆరో పణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో వైకాపా ప్రభుత్వం మోసాలను గ్రహించారని ప్రజలే తగిన విధంగా బుద్ధి చెప్పి ఇంటికి పంపించే కార్యక్రమం తొందర లోనే చేస్తారని ఆయన తెలిపారు. అనంతరం తెదేపా యువ నాయ కులు పి.వి పవన్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ సిద్ధం పేరుతో సచి వాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేసేందుకు వీలున్న కూడా ఖజానా ఖాళీ అవడంతో దిక్కుతోచని పరిస్థి తుల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాలపై బురద చల్లుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో తలుపుల శంకర్, అంజనప్ప నాయుడు, బహావుద్దీ న్, క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ గంగరాజు, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, సర్పంచులు శివప్ప నాయుడు, సుధాకర్, గజ్జల సిద్ధార్థ రెడ్డి, ఎంపీటీసీలు సోమ శేఖర్ రెడ్డి, జయరామ, కృష్ణారెడ్డి, దొనికొండ ఆనంద్,అక్రమ్ బాషా, ఆంజనేయులు, శ్రీరా ముల నాయక్, కేశవరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, బోర్ వెల్స్ రవీం ద్రారెడ్డి, రంగస్వామి రెడ్డి, మాజీ సర్పంచ్ చిరంజీవి, మూడు మండలాల కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎస్పీ

### – నిరంతరం అప్రమత్తంగా ఉండండి

### – మండలంలో చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఎస్పీ

**తనకల్లు, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి బుధవారం తనకల్లు మండల పోలీస్ స్టేషన్ తో పాటు కర్ణాటక, ఆంధ్ర సరిహద్దులో మండలం లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మి కంగా తనిఖీ చేశారు చెక్ పోస్టులను పరిశీలించి అక్కడ సిబ్బందికి సూచనలు సలహాలు జిల్లా ఎస్పీ అందించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నం దున ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఇక్కడి నుండి అక్రమ మద్యం తో పాటు డబ్బు , తదితర కార్యకలాపాలకు ప్రముఖ రహ దారి అవుతుందని అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రచారాల్లో రాజకీయ పార్టీలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెద్ద ఎద్దుల వారి పల్లెలో రిటైర్డ్ జడ్జి నిర్మిస్తున్న



మహిళా సాధికారత భవనాన్ని సందర్శించారు. తన కల్లు పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులను పరిశీ లించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ పాటించాల్సిన నియమ నిబంధనల గురించి బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో రూరల్ సిఐ వెంకటే శ్వర్లు, తనకల్లు ఎస్సై ధరణి బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం..

### – కళాశాలకు అనుమతించకపోవడంతో మనస్తాపం..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని శారద నగర్ సమీపంలో ఉన్న ఓ హాస్టల్ లో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం మెకానికల్ చదువుతున్న చరణ్ అనే విద్యార్థి నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నంద్యాల జిల్లా డోన్ మండలంలోని కొత్త బురుజు గ్రామానికి చెందిన విద్యార్థి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతను గత కొద్ది కాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతని తల్లిదండ్రులు విద్యార్థి తప్పని పరిస్థితుల్లో కళాశాలకు వస్తున్నాడని అతనిని అనుమతించాలని కోరారు. ఇందులో భాగంగానే గురువారం కళాశాలకు వెళ్లిన విద్యార్థిని కళాశాల ఉపాధ్యాయులు అతనిని కళాశాలకు అనుమతించకుండా బయటికి పంపించారు. దీంతో తీవ్ర ఆవేదన చెందిన విద్యార్థి హాస్టల్కు వెళ్లి నిద్ర మాత్రలు మింగి



ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో గమనించిన హాస్టల్ యాజమాన్య సిబ్బంది అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలియజేశారు. తీవ్ర అనారో గ్యం కారణంగా కళాశాలలోని క్లాసులకు సరిగా రాకపోయినా అతనిని అనుమతించాలని అనేకసార్లు వేడుకున్న కనికరం లేని ఉపాధ్యాయులు వ్యవహరించిన తీరుతోనే అతను ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ పాలనలో అభివృద్ధిశూన్యం.. అరాచకం అధికం

**-గ్రామాలలో సవితమ్మకు ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, అరాచకం మాత్రం అధికంగా సాగిందని తెలుగుదేశం పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. ఆమె మండల పరిధిలోని గోపిదేవరపల్లి, దాసిరెడ్డిపల్లి తాండా, దిగువ గంగంపల్లి, ఎగువ గంగంపల్లిలో ఎన్నికలప్రచారం చేపట్టారు. తొలుత గోపిదేవరపల్లి గ్రామ సమీపంలోని ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు చేసిన అనంతరం గ్రామాలలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు ఇంటింటా వివరించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన తప్ప ఎక్కడా అభివృద్ధి జరగలేదని ప్రజలు ఈ నిరంకుశ పాలనలో అనేక విధాలుగా బాదింపపడ్డారన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు పాలనే శరణ్యమని, అందుకోసం ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా వున్నారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల ముసుగులో ప్రజలకు వంద రూపాయలు ఇచ్చి వారి నుండి వెయ్యి రూపాయలు దోచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్రంలో ఆయన, ఆయన ఎమ్మెల్యేలు తప్ప ఎవరు అభివృద్ధి చెందలేదని, అక్రమ సంపాదనలు, ఆయన అనుచర గణనం ఘనంగా అభివృద్ధి చెందారని ఆమె విమర్శించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే మహిళలందరికి ఉచిత ఆర్టీసి ప్రయాణం కల్పించడం జరుగుతుందని, మహిళా సాధికారత ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని ఈ రాష్ట్రం మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేద్దామని ఆమె మరోక సారి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా పలువురు వైకాపా వీడి తెలుగుదేశం తీర్థంను పుచ్చుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ నాయకులు అయిన గంగంపల్లి వెంకటరాముడు, బావక్క, బలిజ కులశేఖర్, అశోక్‌నాయక్ బాబు, ఆంజినాయక్, అశ్వర్థప్ప, తదితరులకు పార్టీలో చేరగా వీరికి పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవానరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు ఉత్తమ్‌రెడ్డి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ బాషా, మాజీ సర్పంచులు నిమ్మల చంద్రశేఖర్, నరేశ్, సుధాకర్‌రెడ్డి, తిరుపాల్, ఒడిగేపల్లి సర్పంచ్ నరసింహమూర్తి, మాజీ జెడ్పిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటరంగారెడ్డి, కన్నారెడ్డి, గంగిరెడ్డి, నరసారం, ప్రభాకర్, వేణుగోపాల్, బూదిలి లక్ష్మిపతి, బాలకృష్ణ చౌదరి, రామస్వామి, రంగనాథం, మణిశేఖర్‌రెడ్డి, నరేంద్ర, శీనప్పల రవి, రెడ్డిచెరువు పల్లి శీనా, హరితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిటాల సునీతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

**-రామగిరిలో జయహొ బిసి వర్క్ షాప్...**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జయహొబీసీ వర్క్ షాప్ మరియు సూపర్ సిక్స్ పథకాలు గురించి మండలంలోని తెదేపా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల సీనియర్ ముఖ్య నాయకులు మండలం కమిటీ మరియు పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు యూనిట్ ఇన్చార్జులు బూత్ కన్వీనర్లు బిఎల్ఎలు వివిధ హొదాలో ఉన్నటువంటి నాయకులు మరియు ముఖ్యంగా బీసీ సోదరులకు బిసి వర్క్ షాప్ మరియు సూపర్ సిక్స్ పథకాల గురించి మీటింగ్ నిర్వహించడం జరిగింది .అలాగే మనం ప్రజల్లోకి ఎలా వెళ్లాలి ,మనం తెలుగుదేశం పార్టీని ఎలా అధికారంలోకి తెచ్చుకోవాలి, మండలంలో ఎలా మనం మెజార్టీ పెంచుకోవాలి ,మన పరిటాల సునీత ను అత్య ధిక మెజారిటీతో ఎలా గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది .అలాగే పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నటువంటి సీనియర్ నాయకులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య, మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, క్లస్టర్ శివకుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మురళి, ఆక్కులప్ప, గ్రామ కమిటీ అధ్యక్షులు పేపరు శీన, సుబ్బరాయుడు, గుర్రంశీన, రాప్తాడ్ను టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదు సీనియర్ నాయకులు చంద్రప్ప బూత్ కన్వీనర్ గంగిరెడ్డి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నీట్ ఎండిఎస్ పరీక్షల్లో

## 29వ ర్యాంకు సాధించిన అంబటి నైమిశ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నీట్ ఎండిఎస్ పరీక్ష ఫలితాలలో ఆల్ ఇండియా 29వ ర్యాంకును శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం విద్యార్థిని అయిన అంబటి నైమిశ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నాగరాజు, తల్లి అర్చన మాట్లాడుతూ నైమిశా చిన్నతనం నుండి చదువు పట్ల ఎంతో ఆసక్తిని చూపేదని, పట్టుదలతో, శ్రమతో కష్టపడి,ఇష్టపడి చదువుతూ చదువుపట్ల అధికంగా మమకారం చూపుతోందని తెలిపారు. పదవ తరగతి ని యశోద కాన్సెప్ట్ స్కూల్లో, ఇంటర్మీడియట్ను హైదరాబాద్ నారాయణ కాలేజీలో చదివిందని వారు తెలిపారు. నీట్ ఎండీఎస్ పరీక్ష ఫలితాలలో 29వ ర్యాంకును సాధించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి అంబటి నైమిశ మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువుల ప్రోత్సాహకరముతోనే తాను ఇంతటి ర్యాంకును సాధించడం నాకెంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ప్రజలకు సేవా భావంతో ముున్ముందు నా కార్యక్రమాన్ని కొనసాగిస్తానని వారు తెలిపారు. నీట్ ఎండీఎస్ కోచింగ్ను కర్ణాటకలోని దావనగిరిలో తీసుకున్నానని తెలిపారు. నాగరాజు అర్చన తల్లిదండ్రులకు ఈ విద్యార్థిని మొదటి సంతానం. తమ్ముడు నిఖిల్ దత్త ఇంజనీరింగ్ బెంగళూరులో చదువుతున్నాడని తెలిపారు. మొత్తం మీద ధర్మవరం పేరు ప్రతిష్టాలను నైమిశాకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తాయి

**- కౌన్సిలర్ సుజాత**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజల దాహార్తిని చలివేంద్రాలు తీరుస్తాయని 29వ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి బాల్రెడ్డి సుజాత, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రేగాటిపల్లి రోడ్డు కాలభైరవేశ్వర స్వామి దేవాలయం దగ్గర వేశవ కాలమును దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని దంపతులు ప్రారంభించారు. అనంతరం బాల్రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ధర్మవరంలో ఎండ తీవ్రత అధికంగా ఉందని, ఆశక్తి గల దాతలు ఎవరైనా సరే పట్టణములో ఎక్కడైనా చలివేంద్రాలు ప్రారంభించి ప్రజల యొక్క దాహార్తిని తీర్చి మానవతా విలువలను పెంచాలని తెలిపారు. ఈ చలివేంద్రం ఏర్పాటుచేసిన నిర్వాహకులను బాల్రెడ్డి దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం..



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ఆదేశాలు మేరకు రామగిరి మండలం " ఎంసీ పల్లి పంచాయతీ తిమ్మాపురం మంగాపురం గ్రామంల లో గురువారం "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవిష్యత్తుక్కు గ్యారెంటీ మరియు "సూపర్ సిక్స్" పథకాలను ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. అలాగే ప్రజలతో మాట్లాడుతూసచివాలయాలు అలాగే కొనసాగిస్తాము, ఇప్పుడు వస్తున్న పథకాలు కూడా కొనసాగిస్తూ అదనంగా సూపర్ సిక్స్ పథకాలు కొనసాగిస్తాము అని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రంగయ్య మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షులు లింగ శ్రీధర్ నాయుడు క్లస్టర్ శివకుమార్ మాదాపురం శంకర మాజీ సర్పంచ్ ముత్యాలు మలుపుల ఆంజనేయులు పరంధామ డీలర్ కిష్టప్ప నాగరాజు నాగప్ప వడ్డీ వెంకటేశులు ఆదినారాయణ గంగాధర రాధాకృష్ణ ఆదిశేషులు నారాయణ మారెప్ప కిష్టప్ప మరియు సి పల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నేడు రాఘవంపల్లిలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాఘవంపల్లి గ్రామంలో గురువారం దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పురస్కరించుకొని దుర్గాదేవి విగ్రహాన్ని గ్రామోత్సవం నిర్వహించారు . గ్రామంలో తెల్లవారుజాము నుండి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టీడీపీకండువా వేసుకుంటావా..నీకెంత ధైర్యం అంటూ..

**-టీడీపీ కార్యకర్తనాగేంద్రపై వైసీపీ నాయకుల దాడి**



**ధర్మవరం మేజర్ న్యూస్** రేయ్ మా ముందే టీడీపీ కండువా వేసుకుని ర్యాలీకి వెళ్తావా నీకెంత ధైర్యం రా అంటూ టీడీపీకార్యకర్త నాగేంద్రపై 27వ వార్డు కౌన్సిలర్భర్త సరితాల బాషతోపాటు మరో ఇద్దరు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల మేరకు... పట్టణంలోని 27వ వార్డుకు చెందిన నాగేంద్ర అనే వ్యక్తి టీడీపీ మొదటి నుంచి టీడీపీ అబిమానిగాఉం టున్నాడు. అందులోభాగంగా గురువారం టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేఅభ్యర్థి సత్యకుమార్ చేపట్టిన ర్యాలీకి టీడీపీకండువా వేసుకుని వెళ్లారు. తిరిగి నాగేంద్ర కేతిరెడ్డికాలనీలోని తన ఇంటికి వస్తుండగా మద్యలో 27వ వార్డు వైసీపీ ఇన్చార్జ్ సరితాల బాషా,రామ్మోహన్రెడ్డి, అశోక్లు తనపై విచక్షణారహితంగా దాడి చేసి నానా దుర్భాషలాడారని బాదితుడు విలపించాడు. తన మెడలో ఉన్న టీడీపీ కండువాను లాక్కొని తన ఎదుటే కాల్చివేశారని బాదితుడు విలపించాడు. తనపై దాడిజరిగిన విషయాన్ని పోలీసులకు పిర్యాదు చేయడానికి వెళ్లితే పోలీసులు పట్టించుకోకపోగా దాడి చేసిన వారు ఇచ్చిన పిర్యాదును తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కార్యాలయానికి వెళ్లి అక్కడున్న నాయకులతో దాడి విషయాన్ని బాదితుడు వివరించారు.

## నూతన బార్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో సీనియర్, జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో నూతన బార్ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసుకున్న రు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా సింగం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గోపికృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎంఏ. ఖరీమ్,కార్యదర్శిగా భార్గవి, కోశాధికారిగా అబ్దుల్ షాబ్ ,కమిటీ సభ్యులుగా ఈడప బత్తిని ప్రసాద్, బాబా ఫక్రుద్దీన్, శంకరయ్య, మోహన్, నరసింహమూర్తి, పెద్దన్న, శివకుమార్లను ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ వారు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికై తాము నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు రాజీనామా

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో సచివాల యం పరిధిలో పనిచేస్తున్న ఐదు మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనా మాలు చేసి ఆ పత్రాన్ని ఎంపీడీవో వరలక్ష్మికి అందజే సినట్లు తెలిపారు. ఓడించి సచివాలయం -2 పరిధిలో రమేష్ , చంద్రశేఖర్ ,గంగాద్రి, బావ ఫక్రుద్దీన్, తంగేడిగుంట గ్రామ సచివాలయం పరిధిలో నరసింహయ్య లు వాలంటీర్ పదవికి రాజీనామా చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కోసం స్వచ్ఛం దంగా పనిచేస్తామని, అందుకోసం వాలంటీర్ జాబ్ ను వదులుకోవ డం జరిగిందని పేర్కొ న్నారు.

# సరస్వతి ఆలయంకోసం భూమిపూజ



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కుటాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చాంప్లా నాయక్ గురు వారం పాఠశాల ఆవరణం లో సరస్వతి గుడి నిర్మా ణం కోసం భూమి పూజ కార్య క్రమం నిర్వహించారు. సరస్వ తి గుడి నిర్మాణం కోసం తన సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలి పారు. విద్యార్థుల సౌకర్యార్థం కోసం గుడి నిర్మాణం తో పాటు విగ్రహాన్ని కూడా ఏర్పా టుచేసి విద్యార్థులకు ప్రతిరోజు పూజలు నిర్వహించే విధంగా పాఠశాలలో సరస్వతి గుడి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విగ్రహం, గుడి ఏర్పాటుతో విద్యార్థులకు అమ్మ వారి కరుణ కటాక్షాలు ఉండే విధంగా నిత్యం పూజించడం జరుగు తుందన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ సారథి జగనన్న

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్:అభివృద్ధి, సంక్షేమ సారథి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటూ అంబేద్కర్ నగర్ లోని హరిజనవాడలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గురువారం పర్యటించారు. కాలనీలో పర్యటిస్తూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అవినీతికి తావు లేకుండా సంక్షేమం, అభివృద్ధి సాధన దిశగా మన వై.సి.పి ప్రభుత్వం ప్రతి గడపకు అందిస్తుందన్నారు.మాటమీద నిలబడే వ్యక్తిగా జగనన్న ఇచ్చిన హామీలు ఇప్పటికే 98శాతం నెరవేర్చాడు అన్నారు. కులం,మతం, ప్రాంతం, పార్టీ చూడం అని ప్రతి ఒక్కరికి లబ్ధి పొందే విధంగా పాలన చేశారు అన్నారు.జగనన్న విప్లవాత్మక మార్పుతో వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను తెచ్చి, లబ్ధిదారులకు లేదా వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు బదిలీ చేస్తూ అవినీతికి తావు లేకుండా చేసిన ఘనత మన జగనన్నది అన్నారు. అక్క చెల్లెమ్మలకు ఒక అన్నగా, తమ్ముడిగా అండగా నిలిచాడు అన్నారు. వైసీపీ పార్టీ గెలుపు కోసం ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీలో ఒకడిగా ఉంటా...
# మీ అభివృద్ధి కోసం పాటుపడతా...

## - రోడ్ షోలో అమిలినేని

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కంబదూరు మండలం ఎర్రబండ, తిమ్మాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలు చల్లుతు, ఘజమాలతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా అమిలినేని మాట్లాడుతూ ఈ ప్రాంతం గురించి తెలుసుకునే ఇక్కడ పోటీ చేయాలని వచ్చా మీలో ఒకడిగా ఉంటా మీ అభివృద్ధి కోసం పాటుపడతానని, ఇక్కడి ప్రాంత ప్రజలకు ఏమి ఇస్తే బాగుంటుందో అది కచ్చితంగా నెరవేరుస్తా, రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబు నాయుడి గారి చేతుల్లో ఉందని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలాని అభ్యర్థించారు. కార్యక్రమంలో కంబదూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు పింఛన్ లబ్ధిదారుల ఉసురు తప్పక తగులుతుంది

## - వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ అహ్మద్



**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరుపేద ల ఇంటి వద్దకే చర్చి వారికి అండగా నిలబ డిన వాలంటీర్ల వ్యవ స్థతో చంద్రబాబు కక్ష కట్టారని, నేడు పిం ఛన్లు పంపిణీలు జా ప్యం జరుగుతోందని వారి ఉసురు చంద్రబా బుకు తప్పక తగులుతుందని వైసిపి ఎమ్మె ల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ కూటమి నాయకులు అవ్వ తాతలు ఇబ్బం దులు ఎదుర్కొంటు న్నారని కొందరు ప్రాణా లు చేయడం కోల్పో యారని ఆవేదన చెందారు. పింఛన్ కోసం వెళ్లిని ప్రాణాలు పోగొట్టు లబ్ధిదారుల కుటుంబాలకు ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నిం చారు. ఐదేళ్లుగా వృద్ధులు ఇలాంటి ఇబ్బందులు పడలేదని ఇలాంటి సంఘటనలు ఎప్పుడు జరగలేద న్నారు. వాలంటీర్ ధర గడపగడపకు సంక్షేమ పథకాలు పింఛన్లు అందించడం జరిగిందని తెలిపారు. కేవలం 5000 గౌరవ వేతనం ను తీసుకుంటూ ప్రజలకు సేవ చేస్తున్న వాలంటీర్లది గొప్ప మనసు అంటూ కితాబిచారు. వాలంటీర్లను టిడిపి నాయకులు తీవ్రవాదులుగా, ఉగ్రవా దులుగా చూస్తున్నారం టూ మండిపడ్డారు. పండుగ పెళ్లిళ్లు ఆదివారం మరేదైనా పేదలకు సేవ చేస్తున్న వాలంటీర్లపై టిడిపికి ద్వేషం ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబు లో వణుకు మొదలై వాళ్లకి వ్యవ స్థను నాశనం చేయ డానికి కంకణం కట్టుకు న్నారని ఆరోపించారు.

# ఓటుద్వారా చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి

## - రాష్ట్ర ప్రజలంతా జగన్ వెంటే నడుస్తున్నారు
## - ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరినందుకు జనమంతా జగనన్న వెంటే ఉన్నారని, అదే విధంగా మరొ ప్రక్క ఓటు ద్వారా చంద్రబాబుకు వ్యతిరేకంగా వేసి బుద్ధి చెపుతు ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా వున్నారని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిఈరలక్కప్ప పేర్కొన్నారు.గురువారం ఈరలక్కప్ప పార్టీ శ్రేణులతో కూడి గంగులవాయి పాళ్యం,గోవిందాపురం పంచాయతీల్లోని గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి గడప గడపకు వెళ్లి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎం గా ఆశీర్వదించడంతోపాటు తనను పార్లపార్లమెంటు అభ్యర్థిని శాంతమ్మను , ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలనిఅభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 70% పైగా ఓటర్లు జగనన్న మళ్లీ సీఎం కావాలని కోరు కుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేసారు.జగనన్న పాలనలో పైసా ఖర్చు లేకుండా అర్హతే ప్రామా ణికం గా తీసుకొని అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. ఎమ్మెల్యే గా పదవి భాధ్యతలు తీసుకున్న మరుక్షణం నుండే మడకశిర ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కావున తనను గెలిపించాలని కోరారు. చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మరని రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారని జోష్యం చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్ బీ నర్సే గౌడ్,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కుంచి టిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ నళిని రంగేగౌడు ,రాష్ట్ర కార్యదర్శులు వైసి గోవర్ధన్ రెడ్డి,రవిశేఖర్ రెడ్డి,జిబి శివకుమార్,రంగేగౌడ్,వాగేష్,పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప,జడ్పిటిసి సరోజమ్మ మూర్తి,ఎంపీపీలు,జడ్పీటీసీలు సచివాలయ కన్వీనర్లు, పట్టణ మండల కన్వీనర్లు, వివిధ విభాగాల నాయకులు గోవిందాపురం సత్యనారా యణ,రవి, నారాయణ స్వామి, కేపీ దివాకర్,నరేష్ రెడ్డి,కృష్ణారెడ్డి, సోషల్ మీడియా తాలూకా కన్వీనర్ మధు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట రాకతో పులకించిన గ్రామాలు..

## - ప్రతి గడపలోనూ తొణికిసలాడిన అభిమానం - నీ వెంటే మేముంటాం అంటూ భరోసా కల్పించిన ప్రజలు



**కదిరి, మేజర్ న్యూస్ :** తలుపుల మండలం వేపమానిపేట పంచాయతీలో టిడిపి, బిజెపి,జనసేన కూట మి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టేందుకు రాగా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పులకించిన ఆనందంతో ఎదురు వెళ్లి ఘన స్వాగతం పలుకుతున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగం గా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ గుర్రం గుండ్లపల్లి, గంజివారిపల్లి, దళితవాడ, కొత్త పూ, పులిగుండ్లవారిపల్లి, జ్యోతివాండ్లపల్లి, జ్యోతివాండ్లపల్లి తండా లలో ప్రచారాన్ని నిర్వహిం చారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు కు ఓటు వేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయగా.. గ్రామాల ప్రజలలో అభిమానం తనికిసలాడింది. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు అన్ని వర్గాలు అభివృద్ధి చందుతారని వివరిం చారు. వీటితో పాటు మరికొన్ని హామీలను సైతం త్వరలోనే ప్రకటించడం జరుగు తుందని ఓటర్లకు వివరించారు. జగన్మోహన్ రెడ్డి చేతకాని నిర్ణయాల వల్ల ప్రజలను నిండా ముంచేసారని, ఇసుక మట్టి దోపిడీ చేశారని, నిరుద్యోగులకు ఐదేళ్లలో ఒక్క జాబు క్యాలెండర్ సైతం విడుదల చేయకుండా వారిని ముంచేసారని, అభివృద్ధి సంక్షేమ పేరుతో రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చేశారని విమర్శించారు. అనుభ వం కలిగినచంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, అందు కోసమే తెలుగు దేశం పార్టీని అధికా రంలోకి తీసుకురావా లని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యర్రగుంట పల్లి పంచాయతీ చిన్న పల్లోళ్ళపల్లి వద్ద జాతీయ రహదారి పై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తనకల్లు మండలం కు చెందిన వెంకట రమణ(58) మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు ...తనకల్లు మండలం రాకుంట పల్లికి చెందిన వెంకట రమణ వ్యక్తిగత పను ల నిమిత్తం నల్లచెరువు వచ్చి తిరుగు ప్రయా ణంలో చిన్న పల్లోళ్ల పల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కోని మృతి చెంది నట్లుగా తెలిపారు. యస్ఐ లింగన్న ఘటన స్థలానికి చేరుకొని , పరిశీలించి ఆపై శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రి కి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్టు పోలీసులు తెలిపారు.



# సత్యకుమార్ ఎంట్రీ గ్రాండ్ సక్సెస్..

## - అడుగడుగునా నీరాజనాలు - భారీగా తరలివచ్చిన అభిమానులు - ర్యాలీలో హైలెట్‌గా నిలిచిన పరిటాల శ్రీరామ్




**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం టిడిపి ఉమ్మడి అభ్యర్థి వై సత్య కుమార్ యాదవ్ ఎంట్రీ గ్రాండ్ సక్సెస్ గా నిలిచింది. సత్య కుమార్ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా అధిష్టానం ఎంపిక చేసిన తర్వాత గురువారం మొదటిసారిగా నియోజకవర్గానికి అడుగుపెట్టారు. నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం ఎర్రాయి పల్లె వద్ద భారీ ఎత్తున స్వాగత ఏర్పాటు చేశారు. పరిటాల శ్రీరామ్తో కలిసి సత్య కుమార్ అక్కడికి రాగానే బాణసంచా కాల్చి స్వాగతించారు. దాదాపు 800 వాహనాల్లో ఎర్రాయిపల్లి నుంచి ధర్మవరం వరకు తరలి రావడంతో జనంతో కిక్కిరిసి పోయింది. వీరి ర్యాలీ గొట్లో రు వద్దకురాగానే గ్రామస్తులు భారీ ఎత్తున స్వాగతం పలికి గొర్రె పిల్లను బహూకరించారు. అక్కడి నుచి ధర్మవరంలోని కదిరి గేటు వద్దకు రాగానే చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడున్న ప్రముఖ చేనేత నాయకులు నాయకురాలు అభ్యర్థి సత్యకుమార్ కు సంపూర్ణ మద్దతు పలికారు. మొదటిసారిగా బీసీ అభ్యర్థి సత్యకుమార్ను ఎంపిక చేయడం అందులోనూ పరిటాల కుటుంబం సంపూర్ణ మద్దతు ప్రకటించడం పట్ల చేనేత బాంధవులు పరిటాల శ్రీరామ్ ను సన్మానించారు. సత్య కుమార్ వెంట మాజీమంత్రి ఆదినారాయణ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, సందింటి శ్రీనివాసులు, కమతం కాటమయ్య, మేకల రామాంజనేయులు, సాకే మద్దిలేటి, భీమినేని ప్రసాద్ నాయుడు, కత్తుల బాబ్జి, వెంట రాగా వీరి ర్యాలీ అత్యంతం ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా మహిళల సైతం రోడ్డుపైకి వచ్చి స్వాగతం చెప్పారు. పరిటాల శ్రీరామ్ ముందుండి కార్యక్రమం నడిపించడంతో చివరివరకు ఆయన ప్రధాన ఆకర్షణగా నిలిచారు. పరిటాల శ్రీరామ్ కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ సత్యం కుమార్ విజయానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పనిచేసి విజయనందించాలని కార్యకర్తలకు అడుగడుగునా ఉద్బోధ చేశారు. ఈ సందర్భంగా సత్యకుమార్ కూడా తన వాక్చాతుర్యంతో నియోజకవర్గ ప్రజలను ఆకట్టుకోవడంలో సక్సెస్ గా నిలిచారు. సత్య కుమా ర్ వాక్చాతుర్యానికి నియోజకవర్గ ప్రజలు ఫిదా అయ్యారంటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. వైసిపి అవినీతి భూకబ్జా దౌర్జన్యాలపై సత్యకుమార్ తీవ్ర స్థాయిలో స్పందించినప్పుడు సభికుల నుంచి చప్పట్లతో మారు మ్రోగిపోయాయి. ఏదేమైనా మొదటిసారిగా సత్యకుమార్ నియోజక వర్గంలో అడుగు పెట్టడం కార్యక్రమం భారీ సక్సెస్ కావడంతో ఎన్డీఏ వర్గాల్లో నూతన ఉత్సాహం వేల్లి విరిసింది.

### వైసీపీ నుంచి టిడిపి లోకి చేరిక...

పట్టణానికి చెందిన నగేష్ తో పాటు మరికొందరు వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పరిటాల శ్రీరామ్ వారికి పార్టీ కండువా కప్పి సాగరంగా ఆహ్వానించారు. నగేష్ మాట్లాడుతూ కొన్ని కారణాలవల్ల పార్టీ ని విడాల్సి వచ్చిందని తిరిగి సొంత గూటికి చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరగాలి

## - విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియలో పిఓలు, ఏపీవోల పాత్ర ఎంతో కీలకమని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎన్నికలే ప్రధానమని విధులకు ఎలాంటి మినహాయింపులు లేవని కలెక్టర్ పి.అరుణ్ బాబు స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెనుగొండ-158 నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు నిర్వర్తించనున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల కొరకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 13న హిందూపురం పార్లమెంట్-20, 6 శాసనసభ స్థానాలకు జరగనున్న ఎన్నికలలో విధులు నిర్వర్తిస్తున్న పిఓ, ఏపీవోలు ప్రస్తుత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి సందేహాలు ఉన్నా కూడా వాటిని వెంటనే ఈ శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనీల ద్వారా నివృత్తిని చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ జరిగే ముందు రోజు అనగా 12-5- 2024వ తేదీన ఉదయం 8 గంటలకు ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని, అలాగే కేటాయించిన పోలింగ్ స్టేషన్ ఇతర పోలింగ్ సిబ్బందిని గుర్తించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఈవీఎంల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళి సజావుగా జరిగే విధంగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళిక బద్దంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 12వేల మంది దాకా ఎన్నికల సిబ్బంది విధులకు హాజరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో ఆరోగ్య రక్షణ కొరకు వీలైనంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఈవీఎంల పనితీరు అవగాహనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం తహశీల్దారులు పిఓలు, ఏపీవోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడిగా మారిన సూపరింటెండెంట్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు వైద్యుడిగా మారారు. గురువారం ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో ఆయన రోగులకు వైద్య చికిత్సలను అందించారు. సూపరింటెండెంట్ స్థాయి అధికారులు సాధారణంగా నిత్యం కార్యాలయ పనులు ఇతర ఒత్తిడిల నేపథ్యంలో ఎలాంటి చికిత్సలు అందించేందుకు ముందుకు రారు. కానీ ఈయన తన వంతు బాధ్యతగా వార్డులకు వెళ్లి అక్కడ ఉన్న రోగులకు వైద్య చికిత్సలను అందిస్తున్నారు. ఉదయం 9 గంటలకే కార్యాలయానికి చేరుకొని అత్యవసర వైద్య విభాగంలో అవసరమైన రోగులకు వైద్య చికిత్సలను అందిస్తున్నారు. ఆయన వ్యవహరిస్తున్న తీరుతో ప్రతి ఒక్కరికి ఆయన ఆదర్శంగా నిలిచారు. దీంతోపాటు తమ పరిధిలో ఉన్న వైద్యశాలలో రోగులకు అందుతున్న సేవలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశా రు. దీంతో ఆయన వ్యవహరిస్తున్న తీరు ఎందరికో ఆదర్శంగా నిలిచింది. ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిర్వర్తించడం ద్వారా ఇతరులకు సేవ చేసే అవకాశం లభిస్తుందని ఆయన వెల్లడించారు.

# 15 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరిక

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలం లోని కేతగాని చెరువు గ్రామంలో టీడీపీ కు చెందిన 15 కుటుంబాలు గురువారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీ చరణ్ సమక్షంలో వైఎస్సార్సీపీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, సర్పంచ్ రామాంజినేయులు , నాయకులు దివాకర్ రెడ్డి, నరసింహ, పాల్గొన్నారు.





# వైసీపీకి గుడ్‌బై చెప్పిన 51 కుటుంబాలు

## - అమిలినేని సమక్షంలో టీడీపీలో చేరిక

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలం తూమకుంట గ్రామంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది.. సర్పంచ్ రామాంజినేయులు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలో పనిచేసిన 51 కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో కుందుర్పి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కురుబ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణరోజును ఆన్ డ్యూటీగానే పరిగణించాలి - యుటిఎఫ్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఎన్నికల విధులలో భాగంగా పిఓలుగా ఏపీవోలుగా శిక్షణ కొరకు హాజరయ్యే ఉపాధ్యాయులకు శిక్షణ రోజును ఆన్ డ్యూటీ గా పరిగణిం చాలని యూపీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శెట్టిపి జయచం ద్ర రెడ్డి, సుధాకర్ కలెక్టరేట్లో అందుబాటులో ఉన్న ఏవో రామాంజనేయ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గురు, శుక్రవారలలో పిఓ, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా శిక్షణకు హాజరైన వారికి ఆన్ డ్యూటీ గానే పరిగణించాలే తప్ప కంపెన్సివ్ సెలవుగా పరిగణించరాదని వారి డిమాండ్ చేశారు. ఎన్నికల శిక్షణ రోజులను మరొక సెలవు దినాల్లో పనిచేయాలని అధికారులు చెప్పడం ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధమన్నారు. కాబట్టి కంపెన్సిటి సెలవులను ఎత్తివే యాలని ఉపాధ్యాయుల తరపున తాము కోరుతున్నామన్నారు.

## మానవసేవే దైవ సేవ..

### - శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మానవసేవే దైవ సేవ అవుతుందని శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 90 మంది రోగులకు పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు ,వాటర్ ప్యాకెట్స్ లను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా పెనుకొండ పట్టణానికి చెందిన వీఆర్వో బాలయ్య నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు దాతలు సహాయ సహకారాలు అందించడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని, ఆసక్తిగల దాతలు కూడా మమ్మల్ని సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ మాధవి, డాక్టర్ నజీర్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలకు వీరి సేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వివిధ రూపేనా సహాయ సహకారాలు శ్రీ సత్యసాయి భజన మండలి వారు నిర్వహించడం పట్ల వారు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# వేర్వేరుగా ముగ్గురు చైన్ స్నాచర్ల అరెస్టు

### - సుమారు రూ. 8 లక్షల విలువ చేసే 12 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం..

### - మీడియాకు వివరాలు వెల్లడించిన జిల్లా ఇన్చార్జి ఎస్పీ ఆర్. విజయభాస్కర్ రెడ్డి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** క్రికెట్ బెట్టింగ్, పేకాట, తదితర వ్యసనాలకు అలవాటుపడి నిందితులు ఏనుముల మారుతి ప్రసాద్, రామ్లు నాయక్ అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి , వ్యసనాల కొనసాగింపు కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. చైన్ స్నాచింగులు పాల్పడాలని వ్యూహరచన చేసుకున్నారు. శివారు ప్రాంతాలు, జన సంచారం లేని ప్రదేశాలలో మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగులకు పాల్పడుతూ వచ్చారు. ఈ ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్లి అనంతపురము, గార్లదిన్నె, తదితర ప్రాంతాలలోని ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగులకు పాల్పడ్డారు. ఊరి బయట, జన సంచారం లేని ప్రాంతాలలో మహిళలను అనుసరించడం, చుట్టూ పరిస్థితులను పరిశీలించడం, అనువైన సమయంలో మహిళల మెడలో ధరించిన చైన్లను లాక్కెళ్లారు. ఇలా... దొంగలించిన బంగారు ను తక్కువ ధరకే విక్రయించి వచ్చిన సొమ్మును జల్సాలకు వినియోగించారు.

**ఈ ముఠా ఇదివరకే చేసిన నేరాలు :**

గత ఏడాదిన్నర కాలంలో అనంతపురం 2 టౌన్, 3 టౌన్, తాడిపత్రి, ధర్మవరం, బత్తలపల్లి, కర్నాటక రాష్ట్రం బళ్లారి, సింధనూరు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేశారు. వీరి పై గతం లో అనంతపురము ఒన్ టౌన్, టూటౌన్, తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్లలో చైన్ స్నాచింగ్ కేసు మరియు కర్నాటక రాష్ట్రం పావగడ నందు చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నాయి

**అరెస్టు :** జిల్లాలో చైన్ స్నాచర్లపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా వేశారు. అనంతపురం సిసిఎస్ సి.ఐ లు ఇస్మాయిల్, వెంకటేష్ నాయక్, జనార్ధన్ , గార్లదిన్నె ఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ జయచంద్రారెడ్డి, తిరుమలేష్... కానిస్టేబుళ్లు రంజిత్, బాలకృష్ణ, షామీర్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని గార్లదిన్నె సమీపంలో ఈరోజు పట్టుకున్నారు. జిల్లా ఇన్చార్జి ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి గారు ఈ పోలీసు



బృందాలను అభినందించారు.

జిల్లా స్పెషల్ బ్రాంచి, సిసిఎస్ పోలీసుల సమాచారంతో అనంతపురం రూరల్ పోలీసులు అరెస్టు చేసిన నిందితుడి వివరాలు:

బి.వేణు వయసు 28 సం., కేశేపల్లి గ్రామం, నార్పల మండలం,

స్వాధీనం చేసుకున్నవి : 9 తులాల బంగారు ఆభరణాలు

ఇతను ఇండియన్ ఆర్మీ జవాన్ గా పని చేస్తున్నాడు. ప్రస్తుతం ఇతను సెలువుపై అనంతపురం వచ్చాడు. క్రికెట్ బెట్టింగ్, పేకాట లాంటి వ్యసనలకు ఆలవాటుపడి ఇతను అప్పులు చేసుకున్నాడు. ఎలాగైనా డబ్బులు ఆయాచితంగా సంపాదించాలని అనుకున్నాడు. చైన్ స్నాచింగులు చేయడం చాలా సులభమని భావించాడు. ఊరి బయట జనసంచారం లేని చోట, మహిళలను టార్గెట్ చేసి అనంతపురం నగరంతో పాటు కురుగుంటలో చైన్ స్నాచింగులు చేశాడు.

జిల్లా స్పెషల్ బ్రాంచి, సిసిఎస్ పోలీసుల సమాచారం మేరకు...అనంతపురం డీఎస్పీ బి.వి.శివారెడ్డి పర్యవేక్షణలో అనంతపురము రూరల్ సి.ఐ రామకృష్ణా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గిరి బాబు...కానిస్టేబుళ్లు శివయ్య, పాండవ, ప్రసాద్, రాంమోహన్ రెడ్డి, రాజశేఖర్ లు బృందంగా ఏర్పడి చైన్ స్నాచింగుల కట్టడిపై నిఘా వేశారు. పక్కా రాబడిన సమాచారం మేరకు కట్టకిందపల్లి సమీపంలో ఈ నిందితుడిని అరెస్టు చేశారు.

# ఘనంగా రాతి గోపురం ప్రతిష్ట..

### - ఆలయ కమిటీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యాదవ వీధిలోని స్వయం భు వరసిద్ధి వినాయక దేవస్థానంలో గర్భగుడి పై భాగములో రాతి గోపురం ప్రతిష్టను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తాదులు, దాతలు, కమిటీ అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మాల గుండ్ల మల్లికార్జున, కార్యదర్శి రమ ణారెడ్డి, సహాయ కార్యదర్శి కోటి వెంకటేష్, కోశాధికారి పిన్ను సురేష్ బాబు మాట్లాడుతూ మూడు కోట్ల రూపాయల అంచనాతో ఈ ఆలయ నిర్మాణం జరుగుతున్నదని, దాతల సహాయ సహకారములతోనే నిర్మాణం వేగవంతంగా అవుతోందని తెలిపారు. ఆలయ కట్టడాలు పూర్తిగా రాతితోనే నిర్మాణం జరుగుతోందని, 25 అడుగుల ఎత్తులో క్రేన్ సహాయముతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్చకులు సుబ్రహ్మణ్యం శాస్త్రి, రాజాలు తొలుత స్వామివారికి ప్రత్యేక



పూజలను నిర్వహించారు. ప్రస్తుతం ఇంకనూ దాతల సహాయ సహకారాలు ఎంతో అవసరమని, ఆసక్తిగల దాతలు ఆలయంలో సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు, దాతలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వృద్ధుడు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తు తెలియని వృద్ధుడు గురువారం సాయంత్రం మృతి చెందాడు. గుర్తు తెలియని వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉండటానికి గుర్తించిన స్థానికులు సమాచారాన్ని ఆసుపత్రి వర్గాలకు వెల్లడించాయి. దీంతో సెక్యూరిటీ సిబ్బంది మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారణతో గుర్తించారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. వృద్ధుడి ఆచూకీ కోసం ఆసుపత్రి వర్గాలను సంప్రదిస్తే వారికి మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు.



### ధర్మవరం ఉమ్మడి పార్టీల అభ్యర్థి సత్యకుమార్‌కు

# స్వాగతం పలికేందుకు తరలిన బాజాపా శ్రేణులు

మడకశిర మేజర్ న్యూస్ : రాజకీయ ఒడిదుడుగుల నేపథ్యంలో గండాలను అధికమించి అనుహ్యాంగా ఉమ్మడి పార్టీల ఒప్పందంలో భాగంగా ధర్మావరం నియోజక వర్గ అభ్యర్థిత్వం ను సత్యకుమార్ యాదవ్ దక్కించుకొని తొలి సారిగా తన నియోజక వర్గం కు వస్తున్న తరుణంలో మడకశిర ప్రాంత బిజెపి శ్రేణు లు స్వాగతం పలికేందుకు తరలి వెళ్ళారు.అభ్యర్థి త్వాన్ని దక్కించుకొని తొలిసారిగా అడుగి డుతున్న సత్య కుమార్ కు స్వాతం పలికేందుకు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 15 వాహనాల్లో పట్టణంలోని సుకన్య ఆసుపత్రి ఆవరణం నుండి అట్టహాసంగా ర్యాలీగా బయలుదేరి తరలి వెళ్లారు.ఈ ర్యాలీలో నియో జకవర్గ కన్వీనర్ హనుమం తప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ హనుమంతప్ప, రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ చంద్రశేఖర్ ,కిసాన్ అసెంబ్లీ ఇన్చార్జి డాక్టర్ కె.ఆర్.వి గుప్తా,రంగెగౌడ్, విక్టోరియ రాని, హనుమంత రాజు, నారాయణ ,నరసింహులు, హనుమంతు, మఠం లక్ష్మీనారాయణ, రవీంద్ర ,పెన్నప్ప తదితరులు లతో కూడి తరలి వెళ్లారు.



## గార్లదిన్నె వద్ద రైల్వే ట్రాక్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి...



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కార్ల తిన్న సమీపంలోని ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్న రైల్వే ట్రాక్పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే పోలీసులు తెలియజేశారు. రైల్వే ట్రాక్ పై మృతదేహం పడి ఉండడంతో గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అతని కుడి చేతికి కడియం ఉందని గుర్తుపట్టని విధంగా మృతదేహం ఉందని వారు తెలియజేశారు. అతని వివరాలు తెలిస్తే రైల్వే పోలీసులకు సంప్రదించాలని కోరారు.

## మండే ఎండలను సైతం లెక్కచేయకుండా టిడిపి ఎన్నికల ప్రచారం

**– సూపర్ సిక్స్‌తో దూసుకువెళ్తున్న తెదేపా శ్రేణులు**



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పి. సడ్లపల్లి గ్రామంలో గురువారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు భగభగ మండే ఎండలను సైతం లెక్కచేయకుండా సూపర్ సిక్స్ తో ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. గ్రామంలోప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీల సూపర్ సిక్స్ క్యాలెండర్ ని,కరపత్రా లను పంచిపెడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త శ్రీనివాసరావు,మండల టిడిపి కన్వీనర్ జయప్ప, తెలుగుదేశం నేత నాగరాజులు తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి మా నాయకుడు అహర్నిశల కష్టపడి పని చేస్తాడని. ఆయన మీద పూర్తి నమ్మకంతోనే ప్రజల్లోకి మేము రాగలుగుతున్నామని అదేవిధంగా

హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ బరిలో ఉంటారని మూడోసారి అతనిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగేష్, బేవనహళ్లి ఆనంద్, మారుతి ప్రసాద్, నాగలింగారెడ్డి, పరిమళ, వెంకటలక్ష్మి, సిటీ ఆంజనేయులు ,చోళ సముద్రం ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, వెంకటాపురం అభి ,మాజీ సర్పంచ్ కోటిపన్న,అశ్వర్థ నారాయణ, కే.రవీంద్ర కుమార్, మాజీ ఎంపిటిసి నరసింహప్ప, బాబావలి, కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్, కొండూరు సర్పంచ్ సిద్ధార్థ్, కోడిపల్లి నాగరాజు, ఈడిగ చంద్రశేఖర్ గౌడ్, ఈడిగ శంకర, మాజీ ఎంపిటిసి రామచంద్ర, సదాశివరెడ్డి, చాకలి రవి, కొండూరు ప్రభాకర్ రెడ్డి, నాగభూషణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.